# వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

## - ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పి వి.రత్న




వడ్డె ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్‌పి వి.రత్న

**పుట్టపర్తి (కల్చరల్), జనవరి 11, ప్రభాతవార్త**

తొలితరం స్వాతంత్ర పోరాట యోధుడు వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా ఎస్‌పి వి.రత్న పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫెన్‌హాల్లో స్వతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న జయంతి వడ్డే ఓబన్న చిత్రపటానికి జిల్లా ఎస్‌పి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి వడ్డె ఓబన్న గొప్పతనాన్ని వివరిస్తూ, జనవరి 11, 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కుడి భుజంగా ఉంటూ సాయుధ పోరులో ఓబన్న సైన్యాధ్యక్షుడిగా వీరోచిత పోరాటం చేశారన్నారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా పనిచేశారని, రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పేద రైతులు గ్రామస్తుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వడ్డే ఓబన్న జీవితం అందరికీ ఆదర్శనీయమని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, ఎస్బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్‌బి సిఐ శ్రీనివాసులు, ఆర్‌ఐ లు మహ్మద్ వలి, మహేష్, ఎస్బి ఎస్‌ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**అగళి, జనవరి 11 ప్రభాతవార్త**



జయంతి వేడుకల్లో పాల్గొన్న తహశీల్దారు

మండల కేంద్రమైన అగళి తహశ్శీల్దారు కార్యాలయం వద్ద వడ్డే ఓబన్న జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు సుబ్బారావు, ఆర్‌ఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న వెనకబడిన తరగతుల కోసం పాటు పడిన విషయాన్ని ఈ సంధ్బంగా వివరించారు. వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం గుర్తించి నిర్వహించడం గర్వకారణం అన్నారు.

# సమాజ బాగు కోసం పోలీసులు పడుతున్న కష్టాన్ని గుర్తించండి

## సైబర్ నేరాల పై అప్రమత్తత అవసరం- సిఐ రాఘవన్





ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతున్న శ్రీ రాఘవన్ ఎస్ఐ రమేష్ బాబు

**సోమందేపల్లి జనవరి 11 ప్రభాత వార్త**

పోలీసు వ్యవస్థ అంటే ఒక నమ్మకమని, పోలీసు అనేవాడు అహోరాత్రులు సమాజ శ్రేయస్సు, ప్రజల బాగోగుల కోసం పరితపించేవాడిని గుర్తించిన నాడే పోలీసు వ్యవస్థకు గుర్తింపు లభిస్తుందని, సమాజంలోని అన్ని వర్గాల వారు పోలీసుల అవసరాన్ని గుర్తించి, వారు చూపిన మార్గాలను అనుసరిస్తే నేరాలకు అడ్డుకట్ట వేయడం జరుగుతుందని పెనుగొండ సి ఐ.రాఘవన్ పేర్కొన్నారు. సమకాలీన సమాజంలో ప్రతి రోజు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయనిప్రజలు అప్రమత్తంగ ఉండాలన్నారు. శనివారం మండల కేంద్రంలోని మారుతి నగర,నూతన కెనరా బ్యాంక్ వద్ద ప్రజలకు,మహిళలకు ఈ మేరకు ముఖాముఖి మాట్లాడుతూ అవగాహన కల్పించారు సోషియల్ మీడియ అయినటువంటి వాట్సప్ లో ఓ యాప్ వస్తోంది అని,దానిని టచ్ చేయగానే మన వాట్సప్ మారి పోవడమే కాకుండ,మన బ్యాంకు ఖాతాలోని డబ్బులు కాజేయడం జరుగుతోందని,అదే విధంగ అనుచిత వ్యక్తులు ఫోన్ చేసి మీకు గుప్త నిధులు ఇస్తామని చెప్పిన,మీకు లాటరి తగిలిందని నమ్మబలికిన వాటిని నమ్మకండని,ఎవ్వైన గుర్తు తెలియని నెంబరు నుండివీడియో కాల్ వచ్చి,మేము డియస్పి,సిఐ,యస్ ఐ మాట్లాడుతున్నాం,మీమీద ఓ కేసు నమోదైంది,మీరు పలానా స్టేషన్ కు రావాలని పిలిచిన మీరు ఆందోళన చెందకుండా వెంటనే ఆ సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్ లోని యస్ ఐ కు లేదా డయల్ 100 కు కాల్ చేసి ఫిర్యాదు చేయా లన్నారు.ఎవరు సైబర్ నేరాలకు బలి కావద్దని సూచించారు. కొంతమంది తల్లిదండ్రులుమీ పిల్లలకు 2 లక్షలు ఖర్చు పెట్టి నూతన బైకులు తీసిస్తున్నారు,కాని 2 వేలు పెట్టి మీ పిల్లలకు హెల్మెట్లు తీసిస్తున్నారా అని ప్రశ్నించారు. రేపు రోడ్డు మీద వెళ్ళేటపుడు జరగరానిది జరిగితే మీ పిల్లల పరిస్థితి ఏంటీ ? రోడ్డు ప్రమాదంలో వారు చనిపోతే మీరు తట్టుకోగలరా,వారికి తలకు తీవ్ర గాయం అయ్యి ఆసుపత్రి పాలు అయితే మీరు భరించగలర,మీ పిల్లలకు కాలు లేదా చేతులు విరిగితే మీరు ఒపికగ ఉండగలరా అని తల్లిదండ్రులకు పలు సూచనలు చేసారు అందించారు.సమాజం కోసం పోలీసులు రాత్రింబవళ్లు కష్టపడుతున్నారని, మీరు ఎవరు సైబర్ నేరాలకు బాధ్యులు కాకూడదని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో యస్ ఐ రమేష్ బాబు,ఏయస్ ఐ మురళి,మహిళా పోలీస్ నందిని పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా మారెంపల్లి మారెన్న.



జిల్లా ఉపాధ్యక్షుడు మరెంపల్లి మారెన్న

**కణేకల్లు, జనవరి 11 ప్రభాతవార్త:**

అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షులుగా కణేకల్లు మండలపరిధిలోని మారెంపల్లి మారెన్నను ఎన్నుకున్నట్లు ఆయన శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను వైయస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మరియు రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి ధన్యవాధాలు తెలిపారు.

# వైసీపీ జిల్లా కోశాధికారిగా పి.నాగిరెడ్డి.

**కణేకల్లు, జనవరి 11 ప్రభాతవార్త:**



జిల్లా కోశాధికారి గేనిగేర పి.నాగిరెడ్డి

అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సిపి జిల్లా కోశాధికారిగా కణేకల్లు మండలంలోని గేనిగేర గ్రామానికి చెందిన పి.నాగిరెడ్డిని ఎన్నుకున్నట్లు శనివారం ఆయన ఓ ప్రకటనలలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్‌సిపి జిల్లా కోశాధికారిగా నన్ను ఎన్నుకున్న వైయస్ఆర్‌జిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి మరియు రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి, జిల్లా, నియోజకవర్గ నాయకులకు ఆయన ధన్యవాధాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయం చేకూరుస్తానని ఆయన తెలిపారు.

# వైఎస్సార్సీపీ జిల్లా కమిటిలో మండల నాయకులు

**బత్తలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త**





వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వెలువరించిన జిల్లా కమిటీలో మండల నేతలకు ప్రాధాన్యం దక్కింది. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. బత్తలపల్లి మండలం నుండి లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాసరెడ్డిని జిల్లా అదికార ప్రతినిధిగానూ, మండల కేంద్రానికి చెందిన కోటి సురేష్ కుమారును జిల్లా ప్రధాన కార్యదర్శిగా, గుమ్మలకుంట గ్రామానికి చెందిన మాదిరెడ్డి జయరామిరెడ్డిని మండల కన్వీనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకంతో నియమించిన మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ కి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్రాంతి పండుగ రోజు కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎస్సై

**చెన్నేకొత్తపల్లి, జనవరి, 11 ప్రభాతవార్త**



ఎస్సై సత్యనారాయణ

సంక్రాంతి పండుగ రోజున కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ సత్యనారాయణ పేర్కొన్నారు, ఈ సందర్భంగా సత్య నారాయణ విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా, చెన్నేకొత్తపల్లి,మండలం లో కోడిపందాలు గాని పేకాట ఆడడం గాని చేయరాదు అలా చేస్తే లోకల్ పోలీస్, అలాగే,స్పెషల్ పార్టీ లతో రైడ్స్ చేసి వారిపైన చట్ట రీత్యా కేసులు పెట్టడం జరుగుతుందన్నారు, ఎక్కడైనా ఇలాంటి చర్యలకు పలుపడితే వారు పోలీస్ వారికి సమాచారం అందించండి అని,అల సమాచారం అందించిన వారి పేర్లు గోప్యన్గా ఉంచబడతాయి, అన్నారు, ఎస్సై సెల్ నెంబర్, 9440796836.

# ఎంపీడీవో కార్యాలయం నందు వడ్డే ఓబన్న జయంతి

**అమరాపురం జనవరి 11 ప్రభాతవార్త**



వడ్డే ఓబన్న జయంతి దృశ్యం

మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా శనివారం ఎంపీపీ ఈరన్న, ఎంపీడీవో రామారావుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఇలాంటి ఎందరో మహనీయులు దేశంకోసం ప్రాణత్యాగం చేశారని మహనీయులు అడుగుజాడల్లో నడుద్దామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆరాధ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 13న బనశంకరిదేవి 19వ వార్షికోత్సవ వేడుకలు

**అమరాపురం జనవరి 11 ప్రభాతవార్త**



మండల పరిధిలో హాలుకూరు గ్రామమునందు శ్రీ బనశంకరి దేవి 19వ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 13న పౌర్ణమి సందర్భంగా వైభవంగా నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వాహకులు బనశంకరి దేవి యువక సంఘం అధ్యక్షుడు ఎం హనుమంతే గౌడ్ తెలిపారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను హాలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అంగన్వాడీ పిల్లలకు ప్లేట్లువితరణ

**బ్రహ్మసముద్రం.జనవరి.11. ప్రభాతవార్త**



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీచేసిన గ్రామస్తులు

మండల పరిధిలోని బై రవానితిప్పగ్రామం నందు అంగన్వాడీ కేంద్రం నకు వచ్చు పిల్లలకు గ్రామస్తులు పద్మనాభ. తిప్పే స్వామి. నాగేంద్ర. ఈరన్న. తదితరులు. 20.మంది పిల్లలకు ప్లేట్లు పంపిణీ చేయ డం జరిగింది.స్పం దించిన అంగన్వాడీ కార్యకర్తలు కొల్లాక్క సూపర్ వైజర్ రామాంజినామ్మ గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# సత్యసాయి జిల్లా ఆర్గ నైజేషన్ సెక్రటరీగా కంబాలప్ప

**సోమందేపల్లి జనవరి 11 ప్రభాతవార్త**



సత్యసాయి జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా కంబాలప్ప

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీ గా రాజకీయ దురంధరుడు, 40 ఏళ్ల రాజకీయ చరిత్ర గల కంబాలప్పకు జగన్ నాయకత్వం లోని రాష్ట్ర వైసిపి పార్టీ అవకాశం కల్పించింది. ఈ సందర్భంగా దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీకి కంబాలప్ప విశేష సేవలు అందించారు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఆయన తనయుడు వైయస్ జగన్ బాటలో నడుస్తూ సోమందేపల్లి మండలంలో వైసిపి పార్టీ ఎదుగుదలకు విశేష కృషి చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో వైసీపీ అధినాయకత్వం మాజీ ముఖ్య మంత్రి వర్యులువైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుశ్రీ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, శ్రీ సత్య సాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉష శ్రీ చరణ్ కంబాలప సేవలను గుర్తించి ఆయన జిల్లా ఆర్గనైజేషన్ కమిటీ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా తన ఎంపీ క కు సహకరించిన చరణ్ రెడ్డి అన్న గారికి,జిల్లా నాయకులకు,నియోజకవర్గం నాయకులకు,మండల నాయకులకు,గ్రామ స్థాయి, నాయకులకు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రతి ఒక్కరికి, పేరుపేరునా ధన్యవాదములు తెలుపుతూ నేను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరి సహాయ సహకరాలతో,పార్టీ కోసం, మరింత గా తన వంతు కష్టపడి పనిచేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

# మండల కేంద్రంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహించిన వడ్డెర కులస్తులు



## మండల కేంద్రంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**బ్రహ్మసముద్రం జనవరి 11 ప్రభాతవార్త**

స్వతంత్ర సమర యోధుడు,రేనాటి సూర్యుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర కులస్తులు మండల కేంద్రంలో శనివారం ఘనంగ నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో శనివారం వడ్డె ఓబన్న జయంతిని వడ్డెర కులస్తులు ఘనంగా జరిపారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు,ఈ సందర్భంగ నాయకులు మాట్లాడుతు స్వాతంత్ర సమర యోధుల్లో వీరుడైన వడ్డే ఒబన్న దేశం కోసం పోరాడి తన ప్రాణాలను భారతావణికి విముక్తి కోసం ప్రాణార్పణ గావించడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఒడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగ జీఓ విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని,సియం చంద్రబాబు,డిప్యుటి సియం పవన్ కళ్యాణ్,స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.వడ్డెర కులస్థుల అభివృద్ధికి,రాజకీయ పరంగ కూడా వడ్డెరలను గుర్తించేలా కృషి చేస్తామన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయపరంగా వడ్డెరలను అన్ని పార్టీల వారు గుర్తించాలన్నారు. గతానికి భిన్నంగా ప్రభుత్వం ఈ ఏడాది వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ గా జరపడం వడ్డెర కులానికి దక్కిన ప్రతిఫలం అన్నారు. తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర్ల సంఘం నాయకులు కులపెద్దలు పాల్గొన్నారు

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**తాడిమర్రి జనవరి 11 ప్రభాతవార్త.**

మండల కేంద్రంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో వెంకట రంగారావు ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగారావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో అలుపెరుగని పోరాటం చేసి అసువులు బాసిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం తరఫున నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అలాంటి దేశభక్తుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్ డి విజయ్ శేఖర్ నాయుడు ఆత్మకూరు సర్పంచ్ శెట్టిపల్లి వెంకటనారాయణ రెడ్డిబిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ వడ్డే చలపతి వడ్డే హనుమంతు లక్ష్మన్న హరినాథ్ రమణయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలి

## - ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్‌వి వెంకటేష్, చలనచిత్ర నటి వినయప్రసాద్

**పావగడ, జనవరి 11 ప్రభాతవార్త**

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక యస్‌యస్‌కె సముదాయ భవనంలో సావిత్రి భాయి పూలె జాతీయుపాధ్యాయురాల ఫౌండేషన్, కర్ణాటక సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలె జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. నేటి మహిళలు అన్నిరంగాల్లోనూ తమ ప్రతిభను చాటుతున్నారన్నారు. విద్యకు ప్రాధాన్యతనిచ్చి విద్యార్థులను విద్యా వంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య మహిళలకు అనేక సదుపాయాలను కల్పించారన్నారు. అన్ని రంగాల్లోనూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని టీచర్స్ డేగా ప్రకటించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చలనచిత్ర నటివినయ ప్రసాద్ మాట్లాడుతూ.. నాటకాల రూపంలో కానీ పాటల రూపంలో కానీ విద్యార్థులకు విద్యాబోధన చేస్తే సులభంగా పాఠాలు అర్థమవుతాయని తెలిపారు. జీవితంలో నేర్చుకునేది చాలా ఉందని ప్రతి మనిషి ఒక విద్యార్థి అని వెల్లడించారు. గురువును తల్లిదండ్రులను జీవితంలో ఎప్పటికీ మరవకూడదని గుర్తు చేశారు. టీచర్లు నగుముఖముతో విద్యార్థులకు పాఠాలు బోధించినప్పుడే విద్యార్థులు కూడా శ్రద్ధగా వింటారన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా నవ్వుతూ ఉండాలని నవ్వుతూనే విద్యార్థులకు పాఠాలు బోదించాలన్నారు. సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో జరగాలన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సావిత్రిభాయి పూలే జాతీయ ఉపాధ్యాయుల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు, రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ లత ఎస్ ముళ్లూర, తాలుక అధ్యక్షురాలు దుర్గమ్మ, పావగడ మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు గీత హనుమంతులయప్ప, సావిత్రిభాయి పూలే చలనచిత్ర నిర్మాత బసవరాజు భూతాళి, బిఈఓ ఇంద్రాణమ్మ, బిఆర్‌సి వెంకటేష్, అక్షరధాసోహ అసిస్టెంట్ డైరెక్టర్ శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.కె.కేశవనాయక్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలని సంతకాల సేకరణ ఉద్యమం

## -విలేఖరుల సమావేశంలో వెల్లడించిన బంజారా సంఘం నాయకులు

**ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బంజారా సంఘం నాయకులు

బంజారా సంఘం జాతీయ నేత ఎస్.కె.కేశవనాయక్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరుతూ సంతకాల సేకరణ ఉద్యమం చేపడుతున్నట్లు బంజారా సంఘం నాయకులు ప్రకటించారు. వజ్రకరూరు మండల పరిధిలోని రూపానాయక్ తండా గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం నాయకులు మాజీ సర్పంచ్ హాలియా నాయక్, దాసునాయక్, నారాయణ, ఎర్రిస్వామినాయక్, తొలిచా నాయక్, గోపాల్‌నాయక్, మంగా నాయక్ తదితరులు మాట్లాడుతూ చట్ట సభలో ఎస్టీల సమస్యలను ప్రస్తావించడానికి అవకాశం కల్పించాలన్నారు. 1970 నుండి మొన్నటి వరకు ఏకధాటిగా సర్పంచుగాను, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా, ఎస్.కె యూనివర్సిటీ సెనేట్ మెంబర్ ఎస్.కె.కేశవనాయక్ సేవలందించారన్నారు. ఎస్టీల సమస్యల పరిష్కారానికి అయన ఎంతో కృషి చేస్తూ వస్తున్నారని కొనియాడారు. ఏ వర్గానికి రాజకీయ ప్రాధాన్యత దక్కలేదో ఆ వర్గానికి రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తామని ఎన్నికలముందు రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారన్నారు. ముఖ్యమంత్రి ఎస్.కె.కేశవనాయక్‌కు ఎమ్మెల్సీ లేదా రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్‌చైర్మెన్‌పదవి ఇవ్వాలని కోరారు. ఇందుకోసం సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడుతున్నామని వారు వివరించారు.

# శబరిమలైకు వెళుతున్న అయ్యప్ప స్వామి భక్తులు..

**కణేకల్లు, జనవరి 11 ప్రభాతవార్త:**



శబరిమలైకు బయలుదేరుతున్న భక్తులు

కణేకల్లు గ్రామంలో శనివారం చెరువుగట్టు దగ్గర ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలై లో జరుగుతున్న అఖండ మకర జ్యోతి దర్శనం కోసం వెళుతున్న అయ్యప్ప స్వామి భక్తులు 40రోజుల దీక్షలో ఉన్న వారు శనివారం రోజున అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కార్యక్రమాలు నిర్వహించారు. స్వాములు పాటలు, భజనలతో ఆలయ ప్రాంగణమంతా స్వామి శరణం, అయ్యప్ప శరణం అంటూ భక్తులు నినాదాలతో హోరెత్తించారు. ఉదయం నుండి అయ్యప్ప స్వామికి అభిషేకాలు, దీపారాధన నిర్వహించి అందరూ స్వామి సన్నిధిలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించి మధ్యాహ్నం తీర్థప్రసాదాలు వినియోగించారు. అనంతరం సాయంత్రం కణేకల్లు నుండి శబరిమలై కు భజనలతో అయ్యప్ప స్వాములు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొన్నారు.

# కరెంటు పోలుల, ఎల్ఈడి బల్బులు ఏర్పాటు

**రామగిరి, జనవరి 11 ప్రభాతవార్త**

రామగిరి మండలం ముత్యాలంపల్లి గ్రామంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ కీర్తి శేషులు ధర్మవరపు కొండన్న తనయుడు ధర్మవరం మురళీ ఆదేశాల మేరకు ఊరు బయట నుంచి ముత్యాలమ్మ గుడి వదరకు ప్రతి 30 మీటర్లకు ఒక పోలు చొప్పున 35 కరెంట్ పోల్లు 40 ఎల్ఈడి బల్బులు 250 వ్యాట్ బల్బులు ఇవ్వడం జరిగింది. వీటిని సంక్రాంతి పండుగ లోపల అమర్చాలని ఆదేశజంచిన సందర్భంగా వీటిని పరిశీలించడానికి వచ్చిన ధర్మవరపు మురళీ, మండల కన్వీనర్ సుధాకర్ తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, స్థానిక ఎంపిటిసి శ్రీనివాసులు, బైటీని ప్రసాద్, స్థానిక ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

# వైకాపా జిల్లా కార్యదర్శిగా కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**లేపాక్షి, జనవరి 11 ప్రభాతవార్త**



కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి

లేపాక్షి మండలంలోని పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డిని జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఆయన ఎంపిక పట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై నమ్మకం వుంచి జిల్లా కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సత్కరించారు.

# హైటెన్షన్ విద్యుత్ తీగలను తొలగించాలి

## - తీగలు ఇంటిపై వెళ్లడంతో ఆందోళన చెందుతున్న కుటుంబం - పలుమార్లు విన్నవించినా పట్టించుకోని అధికారులు

**గుంతకల్లు, జనవరి 11 ప్రభాతవార్త**



ఇంటిపై లాగిన 33 కెవి హైటెన్షన్ విద్యుత్ తీగలు

33 కెవి హై టెన్షన్ విద్యుత్ తీగలు ఇంటిపై వెళ్లడంతో కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో పాల్తూరు ఓబులేసు ఇంటిపై అధికారులు హై టెన్షన్ విద్యుత్ తీగలను లాగారు. ఇంటిపైకి వెళితే ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. ఇదే కాలనీకి చెందిన తమ సమీప బంధువులు 2023 జూలై 27న విద్యుత్ తీగలపై వెళ్లిన చెట్టు కొమ్మలు తొలగించే ప్రయత్నంలో తండ్రి కొడుకులు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో తమ కుటుంబసభ్యులు భయంగా బతకాల్సి వస్తుందని ఓబులేసు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ తీగలు తొలగించాలని వారు కోరుతున్నారు.

## ప్రభుత్వం 117 జీవో రద్దు చేయడం పట్ల ఎస్టియు హర్షం

**- అలాగే సర్వీస్ రూల్స్ పట్ల శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు**

కొత్తచెరువు జనవరి 11 ప్రభాతవార్త



ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.చంద్రశేఖర్ మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ ను పరిగణలోకి తీసుకొని, జీవో నెంబర్ 117 రద్దు చేయడం పట్ల ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. చంద్రశేఖర్ మరియు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 117 రద్దు చేయడం వ ల్ల ప్రభుత్వ పాఠశాలకు జీవం పోసినట్లు అవుతుందని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం వల్ల ఉపాధ్యాయ పోస్టుల సంఖ్య కూడా పెరుగుతుందని తెలిపారు. జీవో రద్దు చేయడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉద్యోగుల ఆర్థిక విషయాల్లో కూడా నిర్ణయం తీసుకుని ఉద్యోగ ఉపాధ్యాయులకి న్యాయం చేయాలని కోరారు. అలాగే బదిలీల చట్టం రూపొందించ ప్రమోషన్లు ఇవ్వాలని సర్వీస్ రూల్స్ పట్ల శ్రద్ధ చూపి వాటిని రూపొందించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ రవిచంద్ర, వెంగమ నాయుడు, శ్రీనివాసులు, శివయ్య, మల్లికార్జున శంకర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## గోకుళం షెడ్లు ప్రారంభం

అగళి, జనవరి 11 ప్రభాతవార్త



షెడ్డును ప్రారంభించిన దృశ్యం

మండల పరిధిలోని కోడిపల్లి పంచాయితీలో గోకుళం షెడ్డును శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపిఓ శివన్న, టిఓ రమేష్‌లు ప్రారంభించారు. ప్రభుత్వం రైతుల హితాన్ని దృష్టిలో ఉంచుకుని విరివిగా షెడ్లను మంజూరు చేసింది. సంక్రాంతి పండుగలోపు ఈ షెడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించడంతో ఆ మేరకు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, తిప్పేస్వామి, సునీల్ రంగారెడ్డి, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇమ్యునైజేషన్ కేంద్రాన్ని పరిశీలించిన డిఇఓ

అగళి, జనవరి 11 ప్రభాతవార్త



ఇమ్యునైజేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఇఓ

మండల పరిధిలోని బొమ్మసానిపల్లి గ్రామంలో జరుగుతున్న చిన్నారులను ఇమ్యునైజేషన్ కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. వీరి వెంట డాక్టర్ శివానంద, గాయత్రి సిబ్బంది ఉన్నారు.

## మండలంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

బత్తలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త



నాలుగు రోడ్ల కూడలిలో వడ్డే ఓబన్న జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో వడ్డే ఓబన్న 218వ జయంతిని పురస్కరించుకొని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ స్వర్ణలత, సిఎస్డిటీ రామకృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహానాయుడు, ఈఓఆర్డి క్రిష్టప్ప, ఏఓ శ్రీనివాసులు, బత్తలపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి తదితరులు వడ్డెర సంఘం నాయకులతో కలిసి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర సమరంలో వడ్డే ఓబన్న కృషి ఎనలేనిదన్నారు. వడ్డెర్ల ఆరాధ్య దైవం, స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో దేరంగుల ప్రతాప్, మంజుల రాధాకృష్ణ, గోగుల మూర్తి, గోగుల బొజ్జప్ప, గోగుల శంకర్, బండల వెంకటేష్, గోగుల రాజు, తిరుపతయ్య, గోగుల రామాంజి, దేరంగుల చంటి, దేరంగుల అశోక్, తిరుపతయ్య, దేరంగుల రాజా తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

బత్తలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త

మండల కేంద్రమైన బత్తలపల్లికి చెందిన ఓ యువకుడు క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. బుక్కపట్నం మండలం యాదాలంకపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ గత 25 సంవత్సరాల క్రితం బత్తలపల్లికి వచ్చి స్థిరనివాసం ఉంటున్నారు. ఈయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. వెంకటరమణ కుమారుడు నాగశేషు (24) అనంతపురంలో ఏసీ మెకానిక్ గా పని చేసుకుంటున్నాడు. ఎప్పుడూ ఫోన్లో మాట్లాడుతుంటే ఎందుకు రా ఎప్పుడూ ఫోన్లో మాట్లాడుతుంటావ్ అని దండించినందుకు ఇంట్లో వారిపై అలిగి బుధవారం రాత్రి అనంతపురం నుంచి వస్తూ యర్రాయపల్లి వద్ద క్రిమిసంహారకమందు సేవించాడు. ఇంటికి వచ్చి భోజనం చేస్తుండగా వాంతులు చేసుకున్నాడు. అనుమానం వచ్చి ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం బెంగుళూరుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన ఎపిడి

గుడిబండ జనవరి 11 ప్రభాతవార్త:



గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న ఎపిడిఓ

మండల పరిధిలోని రాళ్ళ పల్లి పంచాయతీలో రత్నమ్మ, నీలావతి, సన్నమ్మ అనే మహిళా రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన మినీ గోకులం షెడ్లను ఎపిడి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన గోకులం షెడ్లను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణప్ప, మాజీ ఎంపిటిసి నజీర్, టెక్నికల్ అసిస్టెంట్లు లోకేష్,దాస్,తిరుమల గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ దాదు, తెదేపా నాయకులు జగదీష్, జైపాల్,రియాజ్,నరసేగౌడు,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్తూరులో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు

విడపనకల్లు జనవరి 11 ప్రభాతవార్త



ఎల్ఈడీ బల్బులను చూపుతున్న దృశ్యం

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాల్తూరు గ్రామ పంచాయతీ లో ప్రగతిశీల చర్యలు చేపట్టారు. సర్పంచ్ బ్యాలా రాణి ఆధ్వర్యంలో గ్రామంలో కొత్త ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేశారు. అంతేకాక, గ్రామ శుభ్రత కోసం బ్లీచింగ్ పౌడర్, సున్నము ఉపయోగించి సానిటరీ పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలువ మారయ్య, టీడీపీ సీనియర్ నాయకుడు గడ్డం మారయ్య, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, ఎన్.పి. కుమార్ గౌడ, కే. వన్నూరు స్వామి, బావిగడ్డ వన్నూరు స్వామి, వడ్డే ఉల్లిగన్న, చౌడికి గంగన్న, హెచ్. రామకృష్ణ రాజశేఖర్ పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్బంగా కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు- ఎస్సై

తాడిమర్రి జనవరి 11 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్సై క్రిష్ణవేణి

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పని ఎస్ఐ క్రిష్ణవేణి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి ముసుగులో కోడిపందేలు మరియు ఇతర జుదములు నిర్వహించకుండా గ్రామాల్లో టాం టాం వేయడం, మైక్ ప్రచారం, తదితర విస్తృత ప్రచార చర్యలు చేపడుతున్నామని నిబంధనలు ఉల్లగించి కోడిపందేలు మరియు ఇతర జుదాలలో పాల్గొనేవారిపై సెక్షన్ 9(1) ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్, సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974 మరియు సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం 1960 ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తహశీల్దార్ కి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి

విడపనకల్లు జనవరి 11 ప్రభాతవార్త :



తహశీల్దార్ సునీత బాయి

విడపనకల్లు తహశీల్దార్ పనిచేస్తున్న ఆర్.వి. సునీత బాయికి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించడం స్థానిక అధికార వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమెను కర్నూలు నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా నియమించారు. ఈమె విడపనకల్లు తహశీల్దార్ గత ఏడాది ఆగష్టు 5న బాధ్యతలు చేపట్టారు. తన సమర్థవంతమైన పనితీరుతో అందరి మన్ననలు పొందారు. ఈ పదోన్నతితో ఆమె కెరీర్‌లో మరో మైలురాయి చేరుకున్నారు. నూతన బాధ్యతలు స్వీకరించనున్న సునీత బాయికి సహోద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## గోకులం షెడ్ల ద్వారా రైతుల నేస్తంకు ఎంతో ఉపయోగకరం

అమరాపురం జనవరి 11 ప్రభాతవార్త



గోకులం షెడ్డు ప్రారంభోత్సవ దృశ్యం

మండల పరిధిలోని నిద్రగట్ట, ఎర్రగుంట పల్లి, కాచికుంట, చిట్నాడుకు గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను శనివారం ప్రారంభోత్సవం చేశారు. నిద్రగట్ట నరసింహప్ప అనే రైతు 2.30 లక్షలతో, ఎర్రగుంటపల్లి యందు చంద్రప్ప 2.30 లక్షలతో, కాచి కుంట యందు మంజునాథ్ 2.30 లక్షలతో, చిట్టనడుకు మంజునాథ్ 2.30 నిర్మించిన గోకులం షెడ్డు ప్రారంభోత్సవాన్ని టిడిపి నాయకులు ,అధికారులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జగదీష్ ,టిడిపి మండల కన్వీనర్ గణేష్, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, చన్నప్ప, మంజునాథ్, సర్పంచ్ లోకేష్, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, టిడిపి పంచాయతీ కన్వీనర్ చన్న బసప్ప, మాజీ సర్పంచ్ ప్రకాష్, హిమంత రాజు, శ్రీనివాస్, మంజునాథ్, నాగరాజు, ఆనందప్ప, ప్రభాకర్, అలుగుండే గౌడ్, వెంకట్రావు, జయరామప్ప, రంగనాథప్ప, సన్నరంగప్ప తదితర నాయకులతోపాటు ఉపాధిహామీ జేఈ జగదీష్ టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ ,గంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్లు నిద్రగట్ట నరసింహమూర్తి, హలుకూర్ ఓంకార్ ,రవితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగ స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్నజయంతి వేడుకలు

సోమందేపల్లి జనవరి 11 ప్రభాత వార్త



వడ్డే ఓబన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వడ్డెర కులస్తులు

స్వతంత్ర సంగ్రామ యోధుడు, రేనాటి సూర్యుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర కులస్తులు మండల కేంద్రం లో శనివారం ఘనంగ నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో శనివారం వడ్డె ఓబన్న జయంత నీ వడ్డెర కులస్తులు ఘనంగా జరిపారు. మండలవడ్డెర సంఘం అధ్యక్షులు మోహన, టిడిపి పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి ఆధ్వర్యంలో,మాజి జెడ్పిటిసి వెంకట రమణ ,రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు,సోమందేపల్లి మండల తేదేపా కార్యదర్శి వెలుదడకల సూర్యనారాయణ సమక్షంలో వడ్డే ఒబన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి,ఆయనకు నివాళుళు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు,ఈ సందర్భంగ నాయకులు మాట్లాడుతు స్వాతంత్ర సమర యోధుల్లో వీరుడైన వడ్డే ఒబన్న దేశం కోసం పోరాడి తన ప్రాణాలను భారతావణికి విముక్తి కోసం ప్రాణార్పణ గావించడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం ఒడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగ జీఓ విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని,సియం చంద్రబాబు,డిప్యుటి సియం పవన్ కళ్యాణ్,స్థానిక మంత్రీ సవితమ్మ కు ధన్యవాదాలు తెలిపారు.వడ్డెర కులస్థుల అభివృద్ధికి,రాజకీయ పరంగ కూడా వడ్డెరలను గుర్తించేలా కృషి చేస్తామన్నారు. ఆర్థిక సామాజిక రాజకీయపరంగా వడ్డెరలను అన్ని పార్టీల వారు గుర్తించాలన్నారు. గతానికి భిన్నంగా ప్రభుత్వం ఈ ఏడాది వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగ గా జరపడం వడ్డెర కులానికి దక్కిన ప్రతిఫలం అన్నారు. కార్యక్రమంలో సోమందేపల్లి మండల వడ్డేర్ల సంఘం అధ్యక్షులు మోహన,సాగునీటి సంఘ అధ్యక్షులు నారాయణప్ప,వడ్డే సూరి,బాలు, నారాయణ, అంజి, శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, ఆనంద, కళ్యాణ్, నారాయణ, నాగరాజు (ఎంపి), శివప్ప, వెంకటేషు, కిష్ట, రాంచంద్ర, రమేషు, శ్రీనివాసులు, నాగరాజు, సుబ్బు, అనిల్ తదితరులు పాల్గోన్నారు.

## సీజనల్ వ్యాధులు ,హ్యూమన్ మెటా నిమో వైరస్, బాల్యవివాహాలపై అవగాహన..

సత్య సాయి జిల్లా వైద్యము జనవరి 11 ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సీజనల్ వ్యాధులు హెచ్ ఎం పి వి, వివాహ వయస్సు పట్ల ప్రజలకు అవగాహన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్టపర్తి పరిది లోని బత్తలపల్లి, బుగ్గ పల్లి, కొట్లపల్లి నందు సీజనల్ వ్యాధులు , ( హ్యూమన్ మెటా నిమో వైరస్ ) మరియు వివాహ వయస్సు పై శనివారం వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ హ్యూమన్ మెటా నిమో వైరస్ బారిన పడిన వారినుండి తుమ్ములు, దగ్గినపుడు వెలుపడే తుంపర్ల ద్వారా సన్నిహితంగా ఉన్న వారికి, వైరస్ బారిన పడిన వారిని తాకి అచేతులతో ముక్కు,కళ్ళు, నోటిని తాకినవారికి, చిన్న పిల్లలకు, వ్యాధినిరోధక శక్తి తక్కువ ఉన్నవారిలో దీని ప్రభావము ఎక్కువగా ఉండునని తెలియజేశారు. వ్యాధి లక్షణాలు దగ్గు, ముక్కు కారడం, జ్వరము, గొంతు నొప్పి మొదలగు లక్షణాలు కలిగి ఉండునని ఇన్ఫెక్షన్ కలిగిన 36రోజులలో లక్షణాలు బయట పడుతాయని తెలిపారు. ఈ వైరస్ వలన భయపడవలసిన అవసరము లేదని కొన్ని సూచనలు పాటించిన ఈవైరస్ బారినపడకుండా ఆరోగ్యంగా ఉంటారన్నారు. సాధ్య మైనంత వరకు కరచాలనము ఇవ్వద్దని, పలకరింపులో నమస్కారం చేయవలెనని, బయటకు వెళ్ళినపుడు మాస్కు ధరించ వలెనని, బయట నుంచి వచ్చాక చేతులు కాళ్ళు శుభ్రముగా కడుక్కోవాలని, పౌష్టికాహారము భుజించాలని చిన్న పిల్లలు వృద్ధుల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తి గత శుభ్రత పాటించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది అని, వివాహ వయస్సు 21 సంవత్సరములు నిండిన తరువాత ఆడ వారికి గాని మగవారికి గాని వివాహము చేయవలెనని, అప్పుడే వారు మానసికముగా, శారీరకముగా, ఆరోగ్యముగా, ద్రుడముగా వుందురని తెలిపారు. డ్రైడే ఫ్రైడే పాటించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని దోమలు అభివృద్ధిని నిర్మూలించీ జ్వరాల బారిన పడకుండ ఉండాలని ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్ చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పి లు సత్యమ్మ, విజయ భాస్కర్, ఆరోగ్య కార్యకర్తలు పుష్ప, మంజులవాణి,అంగన వాడి టీచర్ యశోద, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, హసీనా పాల్గొన్నారు.

## ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ధర్మవరం రూరల్ జనవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘముల ఎన్నికల నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసినట్టు మండల పశువైద్య శాఖ అధికారి శేఖర్ ఓ ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఈనెల 18న వసంతపురం, 25న నడిమిగడ్డ పల్లి, పోతుకుంట, ఫిబ్రవరి 5న గొట్లూరు ఎన్నికలు జరగనున్నట్లు ఆయన తెలియజేశారు ఈ ఎన్నికలకు డాక్టర్ రమాదేవి ,డాక్టర్ స్వర్ణలత ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహిస్తారని పశు వైద్యాధికారి శేఖర్ తెలిపారు

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

రామగిరి, జనవరి 11 ప్రభాతవార్త



పేరూరులో వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద కేక్‌కట్ చేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

మండలంలోని పేరూరు గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218వ జయంతిని పేరూరులో వడ్డెర సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వడ్డే సోదరులు కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. వడ్డే ఓబన్న బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు చేసిన విధానాన్ని గుర్తు చేసుకుని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అనుచరునిగా స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాటాలు చేశారని వారు గుర్తుకు చేసుకున్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్క వడ్డెర కులస్తులు కొనసాగించాలన్నారు.


## కియా కార్ల కంటైనర్ ట్రక్కు, హెచ్‌పీ గ్యాస్ సిలెండర్ల లారీ ఢీ

**-ఇద్దరు డ్రైవర్లకు తీవ్రగాయాలు, జిల్లా కేంద్రానికి తరలింపు**

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన డ్రైవర్లు రాహుల్‌కుమార్, మురళీకృష్ణ



మండల పరిధిలోని బూదగవి గ్రామంవద్ద అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో శనివారం సాయంత్రం ఎదురెదురుగా కియా కార్ల కంటైనర్ ట్రక్కు, హెచ్‌పీ గ్యాస్ సిలెండర్ల లారీ ఢీకొని జరిగిన ప్రమాదంలో ఇరువురు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...పెనుకొండ వద్దగల కియా కార్ల కర్మాగారం నుండి 6 కార్లతో బీహార్‌కు బయలుదేరిన కంటైనర్ ట్రక్కు, కర్నాటక రాష్ట్రం బళ్లారి నుండి అనంతపురానికి ఖాళీ గ్యాస్ సిలెండర్లతో వెళుతున్న హెచ్‌పీ గ్యాస్‌కు చెందిన లారీ బూదగవి గ్రామంవద్ద ఎదురెదురుగా పరస్పరం బలంగా ఢీకొన్నాయి. దీంతో కార్ల కంటైనర్ ట్రక్కు డ్రైవర్ బీహార్‌కు చెందిన రాహుల్‌కుమార్, గ్యాస్ సిలెండర్ల లారీ డ్రైవర్ రాప్తాడుకు చెందిన మురళీకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు ఇరువురు డ్రైవర్లను మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. యుపీఎస్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి వర్ధంతి వేడుకలు

గుత్తి, జనవరి 11 ప్రభాతవార్త



శాస్త్రికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో శనివారం మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి 58వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ ఆయన చేసిన పరిపాలనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, స్వర్ణాంబ, జెన్నే కుళ్లాయిబాబు, శామ్యూల్, విజయలక్ష్మి, సుబ్బమ్మ, గోవిందు, హుస్సేన్‌అహ్మద్, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**వడ్డే ఓబన్న వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు**

కొత్తచెరువు జనవరి 11 ప్రభాతవార్త



వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ మంత్రి, తెదేపా నాయకులు కేక్ కట్ చేస్తున్న దృశ్యం

భారతమాత ముద్దు బిడ్డ స్వాతంత్ర సమర యోధుడు ఆంగ్లేయులపై పోరాటం చేసిన గొప్ప యోధుడు ఓబన్నను పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి కొనియాడారు శనివారం కొత్తచెరువు మండల కేంద్రంలోని పుట్టపర్తి రహదారిలో ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి రకరకాల పుష్పాలు ప్రత్యేక విద్యుత్ అలంకరణ చేశారు వడ్డే సంఘం నాయకులు ఉదయం 8గంటలకే వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘననివాళులర్పించారు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 జయంతి వేడుకలకు పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం వడ్డెరసంఘం నాయకులు పట్టణకన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పలువురు వడ్డెరలు ఘనస్వాగతం పలికారు. టపాసులు పేల్చి వారికి అపూర్వ స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమర యోధులు వడ్డే ఓబన్న విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులర్పించారు వడ్డెర్లు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిసీల పక్షపాతి అని పేర్కొన్నారు. విశ్వకర్మ, వాల్మీకి మహర్షి,కనకదాస జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా చేపట్టిందన్నారు అలాగే వడ్డే ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగలు గుర్తించినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వడ్డెర్ల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసి రైతుల పక్షాన నిలబడిన వ్యక్తి వడ్డే ఓబన్న అందరికీ ఆదర్శం అన్నారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, పేదలకు అండగా నిలిచిన రేనాటి తొలి స్వాతంత్ర సమరయోధుడు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. ఎమ్మెల్యే ఎంపీ మాజీ మంత్రిని వడ్డెర సంఘం నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండలం వడ్డెర సంఘం నాయకులు ,టిడిపి ,బిజెపి ,జన సేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

**-శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త



శ్రీవారి ప్రాకారోత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ సంవత్సరం పుష్య మాస ద్వాదశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి ్చగా ప్రధానాలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. రెండో శనివారం, విద్యార్థులకు సంక్రాంతి పండుగ సెలవులు కావడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెక్‌పోస్టు ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఆర్డిఓ, డీఎస్పీ

అగళి, జనవరి 11 ప్రభాతవార్త



చెక్‌పోస్టు ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్న ఆర్డిఓ, డీఎస్పీ

గత నెల రోజులుగా కర్ణాటకకు ఇసుక తరలింపు, ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్టే వారే లేరా, ఇసుక రవాణాను అరికట్టండి అన్న శీర్షికలతో పలు కథనాలను ప్రభాతవార్త ప్రచురించింది. అందుకు స్పందించిన అధికారులు ఆర్డిఓ ఆనంద్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐ రాజ్‌కుమార్, తహశీల్దారు సుబ్బారావు,ఎస్ఐ వీరేష్, ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, ఇసుక రవాణాను కర్ణాటకకు తరలి వెళ్లకుండా అరికట్టాలన్న ఉద్దేశ్యంతో చెక్‌పోస్టు ఏర్పాటుకు స్థలాలను పరిశీలించారు. నందరాజనపల్లి వద్ద ఒక చెక్‌పోస్టును, కదిరేపల్లి-ఆలూడి మధ్య ఒక చెక్‌పోస్టును ఏర్పాటు చేయాలని అటు పోలీసు ఉన్నతాధికారులు, ఇటు రెవెన్యూ ఉన్నతాధికారులు స్థలాన్ని పరిశీలించారు. పేదలు ఇల్లు, మరుగుదొడ్లు లాంటి నిర్మాణాల కోసం ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశ పెట్టిందని, కొందరు స్వార్థపరులు వ్యాపారంగా మలుచుకున్నారని, అందుకే చెక్‌పోస్టుల ఏర్పాటుకు పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఏడిఇకి వినతి

**-సమస్యలపై స్పందించడంటూ ఏఇ రఘుపై ఫిర్యాదు**

గుంతకల్లు, జనవరి 11 ప్రభాతవార్త



ఏడిఇ నాగేంద్రకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

పట్టణంలో ఆయా కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం టిడిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు ఏడిఇ నాగేంద్రకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీల్లో సమస్యలను సంబంధిత ఏఇ రఘు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని వాపోయారు. తమ పరిధిలోని సమస్యలను కూడా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్పా పరిష్కరించడం లేదన్నారు. అలాగే ఎస్టిమేషన్ల విషయంలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీలో ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నామన్నారు. సమస్యలను పెడచెవిన పెడుతున్న ఏఇ రఘుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వినతిపత్రం అందచేసిన వారిలో కౌన్సిలర్లు మహాలక్ష్మి, విద్యారాణి, వై.సుధాకర్, హనుమంతు, మాజీ కౌన్సిలర్లు అంజి, రంగన్న, నాయకులు నందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

07ATP11_07ATP11.qxd 11-01-2025 PM 11:05 Page 1



## అరటిచెట్ల నరికివేతపై పోలీసుల విచారణ



గ్రామంలో విచారిస్తున్న పోలీసులు, పోలీసు జాగిలంతో పరిశీలిస్తున్న దృశ్యం

**పుట్లూరు, జనవరి 11 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడుకు చెందిన 1050 అరటిగెలలతో వున్న చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి నరికివేసిన విషయం విదితమే. ఈ సంఘటనకు సంబంధించి అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటేశ్వర్లు, సిఐ సత్యబాబు నేతృత్వంలో కుమ్మనమల గ్రామంలో పోలీసు జాగిలంతో నిందితులను గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ఈ ఘటనపై కుమ్మనమల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారని సమాచారం. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన వారు ఎవరైనా పోలీసులు కఠిన చర్యలు తీసుకుని చెట్లను నరికివేత పరిణామాలు ఎలా వుంటాయో వారికి పోలీసులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## మండల వ్యాప్తంగా 25 గోకులం షెడ్లు

**పుట్లూరు, జనవరి 11 ప్రభాతవార్త**




గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న సర్పంచు శివరామయ్య

పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మండల వ్యాప్తంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పాడి పశువుల గోకులం షెడ్లను ఉపాధి హామీ సిబ్బంది, కూటమి నేతలు పండుగ వాతావరణంలో శనివారం షెడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని చింతకుంట గ్రామంలో సర్పంచు శివరామయ్య షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. పాడి పశువుల సంరక్షణకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో షెడ్లను మంజూరు చేయడం రైతులకు చాలా ఉపయోగకరమైందన్నారు. వైసిపి ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ఏనాడు నిర్వహించలేదని అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంగళరెడ్డి, ఏపిడి అసిస్టెంట్ నరేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమునేంద్ర, తేదేపా కార్యకర్తలు సూర్యనారాయణ, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథుని ఆలయంలో ధనుర్మాసం పూజలు

**తాడిపత్రిరూరల్, జనవరి 11 ప్రభాతవార్త**



మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాసం పూజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## మాలదారులకు కొనసాగుతున్న భిక్ష

**తాడిపత్రిటౌన్, జనవరి 11 ప్రభాతవార్త**



భిక్షలో పాల్గొన్న మాలదారులు

కార్తీకమాసం పురస్కరించుకుని శివమాల, అయ్యప్పస్వామి మాల ధరించిన మాలదారులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డిల ఆధ్వర్యంలో శివాలయం రోడ్డులోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో భిక్ష కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా భిక్ష కార్యక్రమం శనివారం 39వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ముందుగా శ్రీఅయ్యప్పస్వామికి పూజలు నిర్వహించిన అనంతరం హాజరైన మాలదారులకు రమేష్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించారు. ప్రతిరోజు వందలాది మంది మాలదారులు భిక్షలో పాల్గొంటున్నారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నివసిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామపంచాయతీ లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పురాతన వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉద్యమ నేత పరమేశ్వర రావు వర్ధంతి సభ

**అనంతపురం న్యూటౌన్, జనవరి 11 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉద్యమ నేత పూర్వ ప్రధాన కార్యదర్శి నూతలపాటి పరమేశ్వరరావు, మూడవ వర్ధంతి సభ స్తానిక ఉపాధ్యాయ భవన్‌లో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ కామ్రేడ్ పరమేశ్వర రావు లు పాల్గొని ఉద్యమ నేత పరమేవ్వరరావు గురించి కొన్ని విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు నరేష్‌కుమార్, సతీష్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్‌వలి, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వన్నప్ప, నాయకులు రామ్మోహన్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న భారతదేశం ప్రజలకు స్ఫూర్తి

- ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



వడ్డే ఓబన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అమడగూరు, జనవరి 11 ప్రభాతవార్త**

స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి వడ్డే ఓబన్నకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ వడ్డే ఓబన్న భారతదేశ ప్రజలందరికి ఆదర్శనీయుడని వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా పనిచేశారన్నారు. ఆంగ్లేయులు రైతులపై విధించిన శిస్తు రద్దు కోసం, ఆడపిల్లల రక్షణ కోసం వడ్డే ఓబన్న ప్రాణాలను లేక్క చేయకుండా పోరాటం చేశారన్నారు. వడ్డెర్లను ఎస్‌టి జాబితాలో చేర్చాలని వడ్డెర కార్పోరేషన్‌కు అధిక నిధులు ఇవ్వాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిని వడ్డెరులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపియుఎపిడిసి సభ్యులు కాలేనాయక్, డిప్యూటి తహశీల్దార్ మహేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వడ్డెర్ల సంఘం అధ్యక్షులు కిష్టప్ప, నియోజకవర్గం నాయకులు బొట్టు సుధాకర, తిరుపాల్, మహిళా అధ్యక్షురాలు గాయత్రి, ప్రధాన కార్యదర్శి రమణ, టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్‌రెడ్డి, రామచంద్ర, కిష్టప్ప, జయరాం, నీరుగట్టు ఆంజ నేయులు, డీలర్ బాబు, రాజారెడ్డి, పిఆర్‌పి రమణ, రెడ్డప్ప, కృష్ణ, మాజీ ఎంపిపి రామచంద్ర టిడిపి,బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ క్యాలెండర్లను ఆవిష్కరించిన మండల కన్వీనర్



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

**అమడగూరు, జనవరి 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తేదేపా కార్యాలయంలో శనివారం ఆ పార్టీ క్యాలెండర్లను టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల తేదేపా నాయకులు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గాయత్రి, టిడిపి సీనయర్ నాయకులు రామచంద్ర, కిష్టప్ప, రెడ్డప్ప, బొట్టు సుధాకర్, అంజి, తిరుపాల్, జయరాం, బాలు, రమణ, ఆంజనేయులు, రంగప్ప, సుధాకర్‌రెడ్డి, రామప్ప, రమేష్‌నాయక్, కిష్ట, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రూరల్ మండల కన్వీనర్ I గా పవన్ కుమార్

**అనంతపురం రూరల్, జనవరి 11 ప్రభాతవార్త**



పవన్ కుమార్

అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు పవన్ కుమార్ ని వైఎస్ఆర్సిపి రూరల్ మండలం కన్వీనర్ 1 గా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించినట్లు రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కార్యాలయం వారు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ నేను పార్టీకి చేసిన సేవలను రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గుర్తించి నన్ను వైఎస్ఆర్సిపి రూరల్ మండలం కన్వీనర్ 1గా సిఫారసు చేయడంతో ఆయన సిఫారసు మేరకు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నన్ను రూరల్ మండలం కన్వీనర్ 1 గా రెండవసారి నియమించడం జరిగిందని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. నా ఎంపికకు సహకరించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి, జిల్లా మండల వైఎస్ఆర్సిపి నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.

## ఇరువురు నిందితులు అరెస్ట్

**తాడిపత్రిటౌన్, జనవరి 11 ప్రభాతవార్త**



ముద్దాయిలను చూపుతున్న దృశ్యం

అనంతపురం బైపాస్‌రోడ్డులో హైవే వర్క్ చేస్తున్న మెగా కంపెనీ వర్కర్ సునీల్‌కుమార్‌పాండే వద్దకు నలుగురు వ్యక్తులు వచ్చి అతనిని రాళ్లతో కొట్టి అతని సెల్‌ఫోన్ దొంగలించిన కేసులో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా వారి వద్ద నుండి సెల్‌ఫోన్‌తో పాటు బైకును స్వాధీనం చేసుకుని ఆవులనప్రదీప్, షేక్‌హాజీవలి అనే నిందితులను అరెస్ట్ చేసి వారిని కోర్టుకు హాజరు పరిచినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. మరో ఇద్దరు నిందితులు జువేనల్ ఇన్ కన్ఫ్లిక్ట్ విత్‌లాగా గుర్తించి జువేనల్ జస్టిస్ బోర్డుకు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.

## నివాళులు అర్పించిన రమేష్‌రెడ్డి



నివాళులు అర్పిస్తున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జనవరి 11 ప్రభాతవార్త**

అనారోగ్యంతో మృతి చెందిన వైసిపి యువనాయకుడు, వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వైఎస్ అభిషేక్‌రెడ్డికి పులివెందులలో ఆయన గృహంలో పార్థివదేహానికి వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు ఆలూరు రామేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సుల్లో టికెట్లు అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు

- రవాణా శాఖ డిటిసి వీర్రాజు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 11 ప్రభాతవార్త**

సంక్రాంతి సందర్భంగా అధిక ధరలకు బస్సు టికెట్లను అమ్ముతున్న ప్రైవేట్ బస్సుల వివరాలను తెలుసుకుంటున్నామని, అటువంటి బస్సులను సీజ్ చేస్తామని ఉప రవాణా కమిషనర్ ఎం.వీర్రాజు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఈ నెల 10వ తేది నుంచి 18వ తేది వరకు ప్రతిరోజు అధిక ధరలపై బస్సు టికెట్లు అమ్ముతున్న ప్రైవేట్ బస్సులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగందగా 10వ తేదిన 8 బస్సులపై కేసులు నమోదయ్యాయన్నారు.

## గోకులం షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట



గోకులం షెడ్లను రిబ్బన్ కటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

**తనకల్లు, జనవరి 11 ప్రభాతవార్త**

తనకల్లు మండల పరిధిలోని గోళ్ళవారిపల్లిలో గోకులం షెడ్లను శనివారం కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కంది కుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చేసిందని, ఏ శాఖలోనూ అభివృద్ధి జరిగిన దఖలాలు లేవని, అభివృద్ధి జరగకపోగా, అందుకే ప్రజలు వారిని చావు దెబ్బ కొట్టారని, మన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏడు నెలలలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమందరం సహకారం అందించాలని కోరారు. మండల వ్యాప్తంగా మంజూరైన 53 గోకులం షెడ్లల్లో 23 మాత్రమే నిర్మాణం పూర్తి చేసుకున్నాయని మిగిలిన 30 షెడ్లను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గంలోనే అత్యధికంగా పూర్తిచేసిన మండలంగా మన మండలాన్ని నిలపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిడి రమేష్ బాబు, తహాసీల్దార్ శోభ సువర్ణమ్మ, ఎంపీడీవో రెడ్డప్ప, మండల మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, మండల అధికారులు, వివిధ గ్రామాలకు చిందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ



పిహెచ్సీ సిబ్బందితో జిల్లా అధికారి రోజా

**నల్లచెరువు, జనవరి 11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆరోగ్య కేంద్రం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రోజా ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి డెలివరీలు సంబంధించిన వివరములు, వ్యాక్సిన్ ఫీజులు, ఓపి విభాగము, ల్యాబ్ వార్డు, బిపిసి పరిసరాలు అన్ని తనిఖీ చేశారు. సిబ్బందికి సూచనలు తెలుతూ పీహెచ్సీ పనితీరుపై మరియు పీహెచ్‌లో ఎక్కువ డెలివరీలు జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్య అధికారి డాక్టర్ కల్పనరెడ్డి, సీహెచ్ఓ రామచంద్రారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, యెంటి శంకర్, మంజుల, రామాంజులమ్మ, శోభారాణి, ఎఫ్ఎంఓ శ్రావణి, కంటే జెంట్ వర్కర్ గౌరమ్మ, ఇతర ఒప సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

**ముదిగుబ్బ, జనవరి 11 ప్రభాతవార్త**



జయంతి వేడుకలను నిర్వహిస్తున్న వడ్డెర్ల సంఘం నాయకులు

వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ కూడలిలో వడ్డే ఓబన్న చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వడ్డెర్ల సంఘం నాయకులు దేరంగుల ఆది మాట్లాడుతూ రేనాటి స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 1807లో జన్మించి 1846లో మృతి చెందారన్నారు. దేశం స్వాతంత్ర్యం కోసం తెల్లవారిపై ఆయన చేసిన పోరాటం కీర్తిదాయకమని ఆయన ధైర్యసాహసాలు వర్ణించలేనివన్నారు. వడ్డెర్లందరూ ఓబన్నను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అదేవిధంగా ఓబన్న లాంటి మహానుభావుని గురించి దేశంలో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి వుందన్నారు. అంతేకాకుండా ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం సంతోషమని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు వడ్డెర్ల సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటపతి, నెంబర్ వెంకటేష్, ప్రభాకర్, ఆంజనేయులు, గోగుల లక్ష్మీనారాయణ, మంజుల రమణ, ఆటో వీరనారప్ప, పెద్దన్న, మల్లెల శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం




ఆర్థిక సాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

**కదిరి, జనవరి 11 ప్రభాతవార్త**

గత ఏడాది డిసెంబర్ 24వ తేదిన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి మోయిన్ ఖాన్ వైద్య ఖర్చుల నిమిత్తం 1980 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్తుల సంఘం సభ్యులు రూ.1.80 వేలు ఆర్థిక సాయాన్ని కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్ల పల్లిలో ఉన్న స్పేస్ కళాశాలలో శనివారం ఆయన తండ్రి తజముల్లాకు అందజేశారు. మానసధార సేవా సంస్థ, 1980 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు కలిసి మొత్తం 1లక్ష 18వేల రూపాయలు అందజేసినట్లు మానసధార సేవా సంస్థ నిర్వాహకులు యంయస్ ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఖాజాపీర్, రాజారెడ్డి, మైనుద్దీన్, అమర్‌నాథ్, రామాంజి, లక్ష్మినారాయణ, నిజాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ నారాయణస్వామికి విశేషమైన పూజలు

**నంబులపూలకుంట, జనవరి 11 ప్రభాతవార్త**

శ్రీమహావిష్ణువుకు ఎంతో ప్రీతి పాత్రమైన ఇష్టమైన రోజు వైకుంఠ ఏకాదశి. మండల కేంద్రం నడిమిబోటు కొండ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైకుంఠ నారాయణస్వామి గుడి వద్ద అలంకారలతో బక్తాది భక్తులు వచ్చి కాయ కర్పూరం సమర్పించి దేవుని ప్రార్థించడంజరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కొద్ది మంది భక్తులు మాట్లాడుతూ.. మండల కేంద్రం వైష్ణవ దేవుని ఏర్పాటు చేయడం వల్లన మండలానికి మంచి జరుగుతుందని మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవైకుంఠ నారాయణాస్వామి దీవెనలు ప్రతి ఒక్కరికి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని భక్తది భక్తులు కోరడం జరిగింది.

## బయమ్మ మృతి అత్యంత బాధాకరం.

**నల్లమాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త**

టీడీపీ సీనియర్ నాయకుడు టెంట్ కుళ్ళాయి రెడ్డి సతీమణి బయమ్మ మృతి అత్యంత బాధాకరమని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్ల మాడలో తెలుగుదేశం పార్టీకి చెందిన కుల్లాయి రెడ్డి సతీమణి బయమ్మ గుండె పోటుతో మృతి చెందారనే విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హుటాహుటిన నల్లమా డకు విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

## రేణుకా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

- మహిళ కడుపులోని 7కిలోల గడ్డను తొలగించిన వైద్యులు



వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు

**కదిరి, జనవరి 11 ప్రభాతవార్త**

కదిరి పట్టణంలోని రేణుక మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. ఓ మహిళ కడుపులో ఉన్న 7 కిలోల గడ్డను శస్త్ర చికిత్స ద్వారా వైద్యులు బయటకు తొలగించారు. ఇందుకు సంబంధించి వైద్యులు తెలిపిన వివరాలు నల్లచెరువు మండలం తవలమ్మర్రి గ్రామం దిగువపల్లికి చెందిన రోగి మంజుల ఈ నెల 8న రేణుకా ఆసుపత్రికి విచ్చంది. గత 6 సంవత్సరాలుగా పొట్టవాపుతో ఇబ్బంది పడుతోందని కదిరి రేణుకా ఆసుపత్రిలో చూపించగా వైద్యం చేసేందుకు వైద్యులు సరేనన్నట్టు రోగి తల్లి చెప్పారు. దీంతో వైద్యులు అన్నీ పరీక్షలు చేసి రోగికి అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. అందుకు పేషెంట్, వారి బంధువులు అంగీకరించడంతో రేణుకా ఆసుపత్రి వైద్యుల బృందం డాక్టర్, రేణుకారెడ్డి, డాక్టర్ రిషితరెడ్డి, డాక్టర్ విజయ్‌బాబు, డాక్టర్ భాస్కర్‌నాయక్‌లు శస్త్ర చికిత్స నిర్వహించారు. మహిళ కడుపులో నుంచి 7 కిలోల ఫైబ్రయిడ్‌తోపాటు 7 కిలోల గడ్డను తొలగించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు రేణుకా రెడ్డి తెలిపారు. ఇలాంటి ఎన్నో రకాల శస్త్ర చికిత్సలకు ఇక్కడి ప్రజలు బెంగుళూరు, హైదరాబాద్ వంటి నగరా లకు వెళ్తుంటారని అలాంటి వారికి కదిరిలోనే ఇలాంటి ఆపరేషన్లు చేసి మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని డాక్టర్ రేణుకారెడ్డి, డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## సంబరాల్లో వడ్డెర సోదరులు

- అధికారికంగా వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకలు



వడ్డె ఓబన్నకు నివాళులు అర్పిస్తున్న తహశీల్దార్ అనంతాచారి

**ఓబుళదేవరచెరువు, జనవరి 11, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడంతో వడ్డెర సోదరులు సంబరాలు చేసుకున్నారు. శనివారం స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో ఎంపీపి తుమ్మల పర్వీన్‌భాను, ఎంపీడిఓ రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనంతాచారి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయచంద్రలు వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ వడ్డెర్ల ఆరాధ్యదైవం, స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి శాసనసభలో ప్రస్తావించారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామన్నారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జెరిపిటి అంజినప్ప, ఎంపీటిసి భైముతక శ్రీనివాసులు, ఇడగుట్ట ఆంజనేయులు, మస్తానమ్మ, రమణ, ఉత్తప్ప, కిష్టప్ప, పీట్ల మనోహర్, పీట్ల సుధాకర్, సిపిఐ అంజి, బిజేపి వీరాంజినేయులు, ఆటో ఆంజనేయులు, విజయ్, డీలర్ గంగులప్ప, చంద్రాయుడు, మాజీ కోఆప్షన్ నిజాం, టిడిపి నాయకులుఎ మీసేవ సుధాకర్, జౌళి బాబా, రెడ్డెప్పరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సిపిఐ చలపతితో పాటు ఏఓ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్ పద్మనాభరెడ్డి, ఈసీ గుర్రంకొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఏఎస్సైకు ఘన సన్మానం



ఏఎస్సైను సన్మానిస్తున్న బిజేపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 11, ప్రభాతవార్త**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏఎస్సైగా ప్రమోషన్ పొందిన వెంకటరాముడును శనివారం బిజేపి నాయకులు ఘనంగా సన్మానించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ఎంపి హరిక్రిష్ణ, జిల్లా యువమోర్చా కార్యదర్శి నరేష్‌బాబు, మండల ఉపాధ్యక్షుడు నాగప్ప తదితరులు ఏఎస్సై వెంకటరాముడుకు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... వెంకటరాముడు వృత్తిపట్ల నిబద్ధత, నిజాయితీ ఉన్నవ్యక్తి అన్నారు. గతంలో ఓడిసి పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్ సుదీర్ఘ కాలం పనిచేశారన్నారు. గతంలో ఉన్న పరిచాయలతో ప్రజలకు మరింత ఉత్తమమైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శివరామప్ప, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన ఎంపిపి

**ముదిగుబ్బ, జనవరి 11 ప్రభాతవార్త**



మృతుని కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎంపిపి

మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో నివాసం వుంటున్న నారాయణస్వామి కుటుంబాన్ని శనివారం ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణయాదవ్ పరామర్శించారు. గురువారం రాత్రి ఉరి వేసుకుని నారాయణస్వామి కుమారుడు శివప్రసాద్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. శివప్రసాద్ తండ్రి నారాయణస్వామి గత పది సంవత్సరాలుగా మండలంలో కీలక వ్యక్తిగా వుండడంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని ఎంపిపి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అన్ని విధాల ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఎంపిపి పేర్కొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**ఓబుళదేవరచెరువు, జనవరి 11, ప్రభాతవార్త**

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి నేడు(ఆదివారం) మండలంలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే పీఆర్వో సంతోష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలియచేశారు. మండలంలో కొండకమర్ల, మహమ్మదాబాద్ క్రాస్‌లోని మినీ గోకులాల ప్రారంభోత్సవంతో పాటు వెంకటాపురం, సున్నంపల్లిలో పలు కార్యక్రమాలకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కనుక స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పర్యటనలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

